# ఎడారిలో చిరుజల్లు



డా. కె.ఎన్. మల్లీశ్వరి

**"జీవితంలో ఇంతకన్నా ఆనందం వుంటుందా?" పచ్చని లాన్‌లో చుట్టూ పూల మొక్కల మధ్య కేన్ కుర్చీలో కూర్చునివున్న ప్రభాకర్ అప్రయత్నంగా అన్నాడు. సమాధానం లేదు. తనకు తానే వేసుకున్న ఆ ప్రశ్నకి కొంచెం నవ్వొచ్చింది. సాయంత్రపు పిల్లగాలి కొంటెగా అతని నుదుటి మీద జుత్తుని తొలగదోస్తూ వెళ్ళిపోయింది.**

గేటు చప్పుడవడంతో తలెత్తి చూశాడు ప్రభాకర్. కనురెప్ప మూయనీయని అందం ఎదురుగా సాక్షాత్కరించింది. విస్తుపోయి చూస్తుండిపోయాడు అయిదున్నర అడుగుల ఎత్తులో. దానికి తగిన శరీర సౌష్టవంతో ఎల్లోరా గుహలోని శిల్పం ప్రాణం పోసుకొని నడిచి వస్తోందా అన్నట్లు ఓ అందాల సుందరి కనిపించింది.

ప్రభాకర్ అలా చూస్తుండగానే ఆమె చనువుగా లోపలికి వెళుతూ అతనెవరో అన్నట్లు ఓరచూపు చూసింది. అంతే సమయం కోసం ఎదురు చూస్తున్న పూల విలుకాడు బాణం వదలనే వదిలాడు. కానీ ప్రభాకర్ సామాన్యుడు కాదు. గట్టిగా వూపిరి పీల్చి తల పక్కకి తిప్పుకుని ఆ బాణం దెబ్బనుంచి తప్పించుకున్నాడు.

ప్రభాకర్ ఓ పేరుమోసిన కంప్యూటర్ సంస్థలో మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. అతి చిన్న వయసులో పెద్ద హోదా నిర్వహిస్తున్న అతనిలోని గంభీరత్వాన్ని చూసి అది ఉద్యోగపరంగా వచ్చిందనుకుంటారు అందరూ. కానీ అతనికొక్కడికే తెలుసు ఆ గంభీరత్వం వెనకనున్న విషాదం ఏంటో. అతను చిన్నప్పటి నుంచీ ప్రేమరాహిత్యంలో పెరిగాడు.

స్టేటస్ వున్న కుటుంబంలోని జగదీశ్వరీదేవికి కొన్ని కారణాలవల్ల పేదరికంలో వున్న ఆనందరావుతో పెళ్ళయింది. వియ్యానికైనా కయ్యానికైనా సమవుజ్జీ లేకపోతే కష్టమన్న నానుడి ఇక్కడ నిజమైంది. జగదీశ్వరికి అహంకారం ఎక్కువ. ఆనందరావుకు స్వాభిమానం తక్కువ. దాంతో అతను హెన్‌పెక్డ్ హజ్బెండ్‌గా మారాడు.

వాళ్ళకి ఇద్దరు పిల్లలు. మొదట అమ్మాయి చరిత. తర్వాత ప్రభాకర్. చివరికి జగదీశ్వరిలోని ఈగో ఏ స్థాయికి చేరిందంటే పిల్లల్ని ప్రేమగా చూసినా లోకువైపోతానేమోనని వాళ్ళని ఆమడ దూరంలో వుంచేది. ఆనందరావు కూడా పిల్లల పట్ల ఉదాసీనంగా వుండేవాడు. అతను తను పోగొట్టుకున్నదాన్ని అయిడెంటిఫై చేయలేక ఇప్పటికీ దానికోసం మౌనంగా అన్వేషిస్తూనే వున్నాడు.

జగదీశ్వరి తనిష్టప్రకారమే తన అంతస్థుకి సరితూగే అబ్బాయినిచ్చి చరితకి పెళ్ళి చేసింది. తల్లి మాటకి ఎదురు చెప్పకుండా తల వంచింది చరిత, చిన్నప్పటి నుంచీ తల్లి స్వభావాన్ని పరిశీలించి ఆమెలా వుండకూడదని చాలా గట్టిగా నిర్ణయించుకోవడంతో ఆమె జీవితం ఆనందరావు జీవితంలా తయారైంది. ఆమె తన భర్త సమక్షంలో వున్నప్పుడల్లా బెదురుతూ, భయంగా వుండటం చూసి అంతగా వ్యక్తిత్వం వదులుకున్నందుకు ప్రభాకర్‌కి చిరాగ్గా వుండేది.

అతనికి ఇరవై ఏడేళ్ళ వయసు రావడంతో పెళ్ళి చేయాలని చూస్తోంది జగదీశ్వరీదేవి. అతను తన జీవితంలో సన్నిహితంగా పరిశీలించింది తల్లినీ, చరితని. రక్తసంబంధం మాట ఎలా వున్నా వాళ్ళ వ్యక్తిత్వాలు అతనికి నచ్చలేదు. కానీ లోకంలో ఆడవాళ్ళందరూ ఈ రెండు కేటగిరీల్లో ఏదో ఒక దానిలో చేరతారు కాబట్టి అసలు పెళ్ళే చేసుకోనంటాడు ప్రభాకర్. జగదీశ్వరీదేవి ఒప్పుకోదు. ప్రభాకర్ ఎదురు చెప్పడు. అలాగని ఆమె మాటా మన్నించడు. ఆఫీసు పని మీద అతను మూడు నెలలు హైదరాబాద్‌లో వుండాల్సి రావడంతో స్వేచ్ఛగా వూపిరి పీల్చుకుని జూబ్లీ హిల్స్‌లో పెద్ద భవంతిలో, ఒంటరిగా ఆనందంగా వుంటున్న అమ్మమ్మ ప్రభాదేవి దగ్గరకు ఆ రోజే వచ్చాడు ప్రభాకర్.

కన్న సంతానం విభిన్న వ్యక్తిత్వాల్ని సంతరించుకోగా ఎవరితోనూ ఇమడలేక ఒంటరిగా వుంటోంది ప్రభాదేవి. తన పేరుతో వున్న ప్రభాకర్ అంటే ప్రత్యేకాభిమానం ప్రభాదేవికి.

పెళ్ళి విషయంలో ప్రభాకర్ అభిప్రాయం ఉదయమే కనిపెట్టిందావిడ. ఆ విషయం ఆలోచిస్తుండగానే హిమజా సంతోషి వచ్చిందక్కడికి.

తనని చూడగానే ఏదో ఆలోచన తళుక్కుమనడంతో ఆవిడ మొహంలోకి కాంతి పాకి వచ్చింది.

హిమజా సంతోషి వాళ్ళది పక్కిల్లే. ఆమె తల్లిదండ్రులిద్దరూ లండన్‌లో వుంటున్న కొడుకు దగ్గరకు వెళ్ళారు. హిమజకు రీసెర్చ్ వర్క్ వుండటంతో ఆగిపోయింది. ఆడపిల్లని ఒంటరిగా వుంచడం యిష్టం లేక ప్రభాదేవి దగ్గర చనువు ఉండటంతో యిక్కడ వదిలారు.

లైబ్రరీ నుంచి అప్పుడే ఇంటికి వచ్చిన హిమజని చూసి "ఏమ్మా! ఈ రోజు ఆలస్యమైంది? ఆప్యాయంగా అడుగుతూనే "ప్రభా!" అంటూ కేకేసిందావిడ. ఆ వచ్చేది ఎవరోనన్నట్లుగా కుతూహలంగా గుమ్మం వైపు చూడసాగింది హిమజ.

ఓ నిముషానికి గుమ్మం పొడవునా మనిషి కనిపించేసరికి తడబడుతూ తల పక్కకి తిప్పుకుంది.

"మా మనవడు ప్రభాకర్. ఈ అమ్మాయి హిమజ" పరస్పరం పరిచయం చేసిందావిడ.

"నమస్తే" చేతులు జోడించింది హిమజ. హాయ్ హలోలకి అలవాటు పడిన చెవులకు ఆ పిలుపు విచిత్రంగా హాయిగా అనిపించింది ప్రభాకర్‌కి. కానీ హిమజ కూడా ఈ ఇంట్లోనే వుంటోందని తెలిసి కొంచెం అనీజీగా ఫీలయ్యాడు. దానిని ఏమాత్రం దాచుకోలేదతను. మొహం అదోలా పెట్టుకొని అతను తన గదిలోకి వెళ్ళిపోవడాన్ని తెల్లబోయి చూసింది హిమజ. నిజం చెప్పాలంటే కొంచెం హర్టయింది. అది గమనించి మాట మార్చేసి కిచెన్‌లోకి నడిచింది ప్రభాదేవి.

❋ ❋ ❋

ఉదయం ఆరు గంటలు.

సూర్యోదయం కాలేదుగానీ అందుకు సూచనగా తూర్పుకన్య సిగ్గుతో మొహం ఎర్రన చేసుకుంది. మట్టిలోనూ చెట్ల మీదా పడిన మంచు బిందువులు ఇంకా చల్లదనాన్ని పంచుతూనే వున్నాయి. అప్పుడే విరిసిన పూల సౌరభం కిటికీ గుండా లోనికి వ్యాపించింది. గుండెల నిండా ఊపిరి పీల్చి వదిలాడు ప్రభాకర్. అప్పుడే లేవాలనిపించలేదు. కిటికీలోంచి కనిపిస్తున్న ప్రకృతిని చూస్తుండిపోయాడు.

సడెన్‌గా పిక్చర్‌లోకి వచ్చింది హిమజ. అప్పుడే తలారా స్నానం చేసినట్లుంది జుట్టు చివర్ల నుంచి కొద్దిగా నీరు కారుతోంది. పూజకు పూలు కొయ్యడానికి కాబోలు గార్డెన్‌లోకి వచ్చింది. కట్టుకున్న నీలం రంగు చీర శరీరపు తెల్లదనాన్ని బహిర్గతం చేస్తోంది. సన్నని నడుం నెలవంకలా తొంగి చూస్తోంది. అదికాదు ప్రభాకర్‌ని అంతగా ఆకర్షించింది... ఆమె మొహం. అందులోని అమాయకత్వం. స్వచ్ఛంగా వున్న కళ్ళు, పాలబుగ్గల పసిపిల్లలాంటి మొహం. దానికి విరుద్ధంగా చూడగానే సమ్మోహితుల్ని చేసే పర్సనాలిటీ. ఆమె వ్యక్తిత్వాన్ని అంచనా వేయడానికి ప్రయత్నించాడు ఏమీ అర్థం కాలేదు.

అలాగే చూస్తుండిపోయాడు. మధ్యలో ఎందుకో తల తిప్పిన హిమజకి కిటికీలోంచి తనవైపే చూస్తున్న ప్రభాకర్ కనిపించాడు. అది చూసి వడివడిగా లోపలకు వెళ్ళిపోయింది.

అప్పటికి తేరుకున్నాడు ప్రభాకర్. ఏమైంది తనకీ రోజు? అనుకుంటూ తల విదుల్చుకుని మైకం నుంచి తేరుకున్నాడు. లేచి స్నానం చేసి హాల్లోకి అడుగుపెట్టి అటూ ఇటూ చూశాడు. అలికిడి లేదు. "అమ్మమ్మా" కొంచెం గట్టిగా పిలిచాడు. ఆవిడ పలకలేదు గానీ మబ్బుల చాటు నుంచి చందమామ తొంగి చూసినట్లు కిచెన్ తలుపుని చాటు చేసుకొని మొహం మాత్రం బైటకు పెట్టి "మామ్మగారు లేరు. మీకు ఈ లెటర్ ఇమ్మన్నారు" పువ్వులాంటి చెయ్యి చాపింది హిమజ.

అయోమయంగా చూసి లెటర్ అందుకున్నాడు. దాని సారాంశం ఏంటంటే తెలిసినవాళ్ళు ఉత్తరదేశ యాత్రలకు వెళుతూ రాత్రి ఫోన్ చేయడం వల్ల తెల్లవారుఝామున అర్జెంట్‌గా బయల్దేరాల్సి వచ్చిందనీ, ఇంట్లో నగా, నట్రా చాలా వుంది కాబట్టి వేళపట్టున ఇంటికి రమ్మని రాసిందావిడ.

చదవగానే బిక్కమొహం వేశాడు ప్రభాకర్. నెలరోజులు ఒంటరిగా ఈ అమ్మాయితోనా? ఆ అవస్థ నుంచి తేరుకోగానే చిరాకు పుట్టుకొచ్చిందతనికి. అసలు ఈ అమ్మాయి ఎలా ఒప్పుకుంది పరాయి వాళ్ళతో ఒంటరిగా వుండటానికి? హాల్లో మధ్యలో నిలబడి చేతిలో ఉత్తరం పట్టుకుని నొసలు ముడివేసి తీవ్రంగా ఆలోచిస్తుండగా హిమజ టిఫిన్ తెచ్చి డైనింగ్ టేబిల్ మీద పెట్టింది.

ప్రభాకర్ చూడనట్లుగా చరచరా బెడ్‌రూంకి వెళ్ళి తన బ్రీఫ్‌కేస్ తీసుకొని బైటకి నడిచి కార్ స్టార్ట్ చేశాడు. అతను ఒక్కసారన్నా వెనక్కి తిరిగి చూసుంటే ఆ కాటుక కళ్ళలో రెపరెపలాడుతున్న బాధా కెరటాల్ని గమనించి వుండేవాడు.

❋ ❋ ❋

సాయంత్రం అయిదున్నర గంటల సమయం కావడంతో బస్టాప్ చాలా సందడిగా వుంది. తనెక్కాల్సిన బస్ కోసం పావుగంట నుంచీ ఎదురు చూస్తోంది హిమజ. ఇంటికి త్వరగా వెళ్తుండమని మామ్మగారు మరీమరీ చెప్పారు. కారు డ్రైవింగ్ నేర్చుకోకపోవడంతో బస్సుల్లో వెళ్ళాల్సి వస్తోంది. ఆటోలో వేళ్ళే దూరమూ కాదు. ఆలోచనల్లో వుండగానే అకస్మాత్తుగా తన ముందు హోండా సిటీ కారు ఆగింది. డ్రైవింగ్ సీట్లో ప్రభాకర్. కానీ అతను అటెటో చూస్తూ కనిపించాడు.

ఇతను ఎవరికోసం కారాపాడో అర్థం కాక దిక్కులు చూసి మళ్ళీ అతని వంక చూసింది. అప్పుడు ఒకే ఒక క్షణం ఆమె వంక చూసి మళ్ళీ యథావిధిగా అటెటో చూడసాగాడు.

ఓహ్ ఇంతకీ అతను కారాపింది తనకోసమా? పిలవ్వొచ్చు కదా! రోషం ఉప్పొంగింది కానీ వివేకం హెచ్చరించడంతో కామ్‌గా డోర్ తెరిచి కూర్చుంది. స్మూత్‌గా కదిలిందికారు. పది నిముషాలు మౌనంగా గడిచాయి. కంటి చివరల నుంచి అతని రూపం కనిపిస్తోంది. స్టీరింగ్ చుట్టూ బిగుసుకుని దృఢమైన తెల్లని చేతులు బిగించినట్లున్న ఎర్రని పెదాలు. పొగరుగా సవాల్ చేస్తున్నట్లున్న నాశిక. సమున్నతంగా కనిపిస్తున్న భుజాలను చూస్తూ ఆలోచిస్తోంది హిమజ.


ఓ పక్కకి ఒదిగినట్లు కూర్చున్న హిమజని చూసేసరికి చరిత గుర్తొచ్చి కాస్తంత తేలికపాటి అభిప్రాయం కలిగిందతనికి.

"నాకు బాడీ లాంగ్వేజ్ తెలుసు" అకస్మాత్తుగా అన్నాడు ప్రభాకర్.

బిత్తరపోయింది హిమజ. అతనే కంటిన్యూ చేశాడు.

***(మిగతా 46వ పేజీలో చూడండి)***

## జీవన చరిత్ర



**కక్ష్యలపై సాగిపోతున్నాయి రాకెట్లు**
**మానవ మేధస్సు విశ్వానికి చాటుతూ**
**నిర్దేశిత లక్ష్యం వైపు విజృంభిస్తున్నాయి**
**క్షిపణులు**
**దారుణ మారణకాండకు సంకేతాలుగా**
**నిలుస్తూ**
**కక్ష్యలూ కార్పణ్యాలతో నెత్తురు**
**చిమ్ముతున్నారు.**
**మమతా సమతలను కాలరాస్తూ**
**రకరకాల రాజకీయ ఫ్యాక్షనిస్టు రౌడీలు**
**అక్షరగవాక్షాల నుంచి సద్భావనలు**
**విరజిమ్ముతూ శాంతి, క్రాంతి**
**భూతలంపై వెల్లివిరియాలనీ**
**అనుక్షణం శ్రమిస్తున్నారు రచయితలు**
**నిరక్షర కుక్షిలయినా నిరంతరం శ్రమిస్తూ**
**జనావళి కడుపు నింపుతూ**
**మాడుతున్నారు**
**ధరిత్రిని నమ్ముకున్న రైతులు**
**పాలించవలసిన ఏలికలు మాత్రం**
**క్షణక్షణం చీలికలు సృష్టిస్తూ**
**సర్వం కైంకర్యం చేస్తూ**
**అపర బకాసురుల్లా వెలిగిపోతున్నారు**
**ఇదే నవభారత జీవన చిత్రం!**

**- గాయత్రి**

# ఎడారిలో చిరుజల్లు (కథ)

(23వ పేజీ తరువాయి)

“మీరు కూర్చున్న పద్ధతినిబట్టి చూస్తే మీరు చాలా భయస్థులు. ఇంత భయం వున్నవారు నెల రోజులు నాతో ఒంటరిగా ఎలా వుంటారు?” అడిగాడు. ఎంత కాదనుకున్నా అతని గొంతులో కొంచెం వ్యంగ్యం తొంగి చూసింది.

వినగానే చిరునవ్వు నవ్వింది హిమజ. రాత్రి నిద్రలో నడుం పట్టేసింది నాయనా. అదీ నా అవస్థ మనస్సులోనే అనుకుంది పైకిమాత్రం ఏమనలేదు. ఈ దెబ్బకి ఈ అమ్మాయి తనని వదిలేసి ఏ చుట్టాలింటికో వెళ్ళిపోతే బావుండును. ఆ మాట ఆమె నోటివెంట ఎప్పుడు వస్తుందా అని ఆతృతగా చూస్తున్నాడు. ఇల్లు రానే వచ్చింది. ఆమె కారు దిగి డోర్ వేస్తూ కొంచెం వంగి “మీకు నాతో కలిసి వుండటం ఇష్టం లేదు. అది పైకి చెప్పలేక రకరకాలుగా మాట్లాడుతున్నారు. అవునా? బై ది బై నాకు బాడీ లాంగ్వేజ్ రాదు భయపడకండి” చెప్పి గలగలా నవ్వేసి లోనికి వెళ్ళిపోయింది.

ఆమె మాటలు విని ముందు తెల్లబోయి తర్వాత మొహం గంటు పెట్టుకున్నాడు. ఏడున్నర వరకూ తన గదిలోనే గడిపి తర్వాత విసుగొచ్చి హాల్లోకి వచ్చాడు. అక్కడ హిమజ టివీ చూస్తూ కనిపించింది. ఒకసారి ఆమె వైపు చూసి మొహం తిప్పుకోవాలను కున్నాడు కానీ సాధ్యపడలేదు. హిమజ ఆకాశం రంగు చుడీదార్‌లో ఆహ్లాదంగా కనిపిస్తోంది. నున్నగా మెరుస్తున్న బుగ్గలు. స్వచ్ఛమైన కళ్ళు. అరవిరిసిన రోజా పూవులా తాజాగా వుంది. చూసేకొద్దీ చూడాలనిపిస్తోంది ఆమె. బలవంతాన చూపులు మరల్చుకుని టివీ మీద దృష్టి కేంద్రీకరించాడు.

కాసేపటికి తల తిప్పి చూసేసరికి హిమజ తననే చూస్తూ కనిపించింది. తన చూడగానే గాభరాగా తల తిప్పుకోలేదు. పసిపాపలా ఆత్మీయంగా చిరునవ్వు నవ్వింది. కల్మషరహితంగా వున్న ఆ నవ్వుని చూసి గిల్టీగా ఫీలయ్యాడు.

“నా మీద మీకు అకారణంగా అసహ్యం కలిగిందెందుకు?” ఫ్రాంక్‌గా అడిగిందామె.

హిమజ అంత డైరెక్ట్‌గా అడుగుతుందని వూహించకపోవడంతో తత్తరపడ్డాడు.

“చూడండి ..మామ్మగారు ఒక నమ్మకంతో మనల్ని ఇక్కడ వుంచారు. నా వరకూ నేనెప్పుడూ మీకు ఇబ్బంది కలిగించను. అయినా యిద్దరు వ్యక్తుల మధ్య రిలేషన్ ఏ స్థాయిలో వున్నా దానికి తగిన ట్రాన్స్‌పరెన్సీ మెయింటెయిన్ చేస్తే ఏ సమస్యలూ రావు. నన్ను మీ ఫ్రెండ్ అనుకోండి. ఇందుకు ఒప్పుకుంటే మీడ మీద డిన్నర్ ఎరేంజ్ చేశాను. పైకి రండి” అని చెప్పి లేచి మెట్ల వైపు వెళుతూ వెనక్కి తిరిగి చూసి “ఇప్పటికి పదిసార్లు డిషెస్ మోసుకుంటూ పైకీ కిందికీ తిరిగాను. ఇంకా ఛెయిర్స్ పట్టుకెళ్లాలి. హెల్ప్ చెయ్యొచ్చుగా” మూతి సున్నాలా చుట్టి గారాంగా అంది.

అప్పటివరకూ ఆమె మాటలకు అర్థాన్ని వెతుక్కుంటున్న అతనికి ఆమె మాట్లాడిన చివరి మాటలకు అకస్మాత్తుగా ముద్దొచ్చింది. అలా జరిగినందుకు ఆశ్చర్యపడుతుంటే ఓ పక్క నుంచి వద్దన్నా విశాలమైన నవ్వు తోసుకొని వచ్చి మొహంలో వెయ్యి కాండిల్స్ బల్బ్‌ని వెలిగించింది.

అతను లేచి రెండు ఫోల్డింగ్ ఛేర్స్‌ని పట్టుకుని మెట్ల వైపు వస్తుంటే సంభ్రమంతో చూసి ఛెంగు ఛెంగున మెట్లెక్కేసింది హిమజ.

పైన ఎరేంజ్‌మెంట్స్ చూసి ఆశ్చర్యపోయాడు ప్రభాకర్. పైన పరుచుకున్న చిక్కని వెన్నెల్లో తెల్లని టేబిల్ క్లాత్ మీద రకరకాల వంటకాలు ఘుమ ఘుమలాడుతున్నాయి. పిల్లగాలి మంద్రంగా వీస్తోంది. ఆకాశంలో చుక్కలు తళుక్కుమంటున్నాయి. మేడ మీదకి పాకిన సన్నజాజి తీగనుంచి మొగ్గలు విడివడి సువాసనలు వెదజల్లుతున్నాయి. ఆ పరిసరాలను చూసి అతను మైమరచిపోయాడు.

“ఫెంటాస్టిక్” అప్రయత్నంగా అన్నాడు. అతను స్వతహాగా భావుకుడు. కానీ ప్రేమరాహిత్యం అతనిలోని లాలిత్యాన్ని చంపేసింది. మళ్ళీయిన్నాళ్ళకు అతనికి ప్రకృతి విలువ తెలిసి వస్తోంది.

ఇద్దరూ భోజనాలకు కూర్చున్నారు. ఎవరికి కావలసినవి వాళ్ళు వడ్డించుకుంటున్నారు. అన్నీ అతనికి నచ్చిన ప్రిపరేషన్స్ ఎలా జరిగిందో కానీ ఇద్దరి మధ్యా ఎడతెగని కబుర్లు ఏర్పడిపోయాయి.

ఇద్దరూ ఒకరి విషయాలు మరొకరు చెప్పేసుకున్నారు. భోజనం ముగిసేసరికి నలభై అయిదు నిముషాలు పట్టింది.

“యూ నో నేను ఫైనలియర్‌లో వుండగా ఏమైందంటే” అతను తన్మయత్వంతో చెప్పుకుపోతుంటే హిమజ తదేకంగా అతని వంక చూస్తూనే వుంది. అతని మొహంలోని సంతోషం చూస్తుంటే ముచ్చటగా అనిపించింది. స్త్రీ సహజమైన ఆత్మీయతని అణచుకోలేక అతని బుగ్గ పట్టుకుని చిన్నగా సాగదీస్తూ “ఇంత చైతన్యాన్ని మనసులో ఉంచుకుని పైకి చిరాగ్గా అసహనంగా కన్పిస్తారెందుకూ?” అంది.

బుగ్గని వదుల్చుకోడానికి ఆమె చెయ్యి పట్టుకున్నాడు ప్రభాకర్. ఆ స్పర్శకి ఆమె తెలివిలోకి వచ్చింది. చటుక్కున చెయ్యి వెనక్కి తీసుకుంది. సంకోచంగా అనిపించి పిట్టగోడ దగ్గరకు నడిచి సన్నజాజి పూలు కొయ్యడం ప్రారంభించింది.

❄ ❄ ❄

పది రోజులు గడిచాయి. ఈ పది రోజుల్లోనూ కొత్త జన్మ ఎత్తినట్లుగా వుంది ప్రభాకర్‌కి.

హిమజని చూస్తుంటే ఎంతో ఆశ్చర్యంగా అనిపిస్తోంది. తల్లిలా డామినేట్ చెయ్యదు. అక్కటా బేలగా వుండదు. కానీ ఈ అమ్మాయికీ కోపం వస్తుంది. అలుగుతుంది. ఆ అలక చూడగానే నవ్వొచ్చేసి బుజ్జగించాలనిపిస్తుంది. ఈ అమ్మాయిలోనూ అజ్ఞానం వుంది. కానీ ఈ పని యిలా చెయ్యాలమ్మా అని ఓపికగా నచ్చజెప్పాలనిపిస్తుంది. అమాయకంగా, ఆనందంగా, తెలివి తేటలతో వుంటుంది.

ఈ అమ్మాయి చెల్లిగానో, భార్యగానో, తల్లిగానో, ఫ్రెండ్‌గానో ఎవరితో ఏ అనుబంధాన్ని కలిగి వున్నాదానిలో సంపూర్ణత్వాన్ని నింపగలదు. అంతేకాదు, గత రెండు మూడు రోజులుగా తనలో వచ్చిన మార్పుని చూస్తుంటే తనకే ఆశ్చర్యంగా వుంటోంది. తనకి వచ్చే ఆమె మాటలు వింటూ ఆమెను చూస్తూ వుంటే దగ్గరగా తీసుకొని హత్తుకోవాలనీ, అలిగినప్పుడు సున్నాలా చుట్టిన పెదవులపై తనదైన ముద్ర వేయాలనీ ఒక్కోసారి మరీ చిత్రంగా తుఫానుగాలి కన్నా ఉధృతంగా వాంఛలు పురివిప్పుకుంటుంటే అసలేంటి ఈ అమ్మాయిలో శక్తి అన్పిస్తోంది.


ఆడవాళ్ళ పట్ల తనకున్న అభిప్రాయాల్ని సమూలంగా మార్చేస్తోంది హిమజ.

ఆ రోజు ఆదివారం కావడంతో బెడ్‌మీద నుంచి లేవకుండానే తాపీగా ఆలోచిస్తున్నాడు ప్రభాకర్. ఇంతలో తలుపు నాక్ చేసిన చప్పుడు వినిపించింది.

“కమిన్” ఇటువైపు ఒత్తిగిలి అన్నాడు.

“మీరిక నిద్రలేస్తారా లేవరా?” నడుం మీద చేయి వేసుకొని నిలబడి కళ్ళు పెద్దవి చేసి సాధ్యమైనంత సీరియస్‌గా వుండటానికి ప్రయత్నిస్తూ అంది హిమజ.

## ఉత్తరాలు



### అభినందనలు

**7.** 9.05 సంచికలో మనిషికి కావలసింది కథలో “ప్రపంచంలో ఎవరికైనా అత్యంత అనందాన్ని కలిగించే విషయం ఏమిటంటే చనిపోయినవారు తిరిగి బ్రతకడం” అని రాశారు. ఇది వాస్తవం కాదు. మమకారానికి కారణం, తమవారు చనిపోతే తిరిగి రారు అనే భావన ఉండటం వల్లనే. వాళ్ళు తిరిగి వస్తారని తెలిస్తే, ఎలాగూ తిరిగి వచ్చేవారే కదా అని ఈ ప్రేమానుబంధాలు ఉండవు. అలాగే బాల్యం, యవ్వనం అంటే అమిత ప్రేమకి కారణం ఇదే.


– కె. రామారావు, హైదరాబాద్

### రాజకీయ భారతం బాగుంది

**31.** 8.05 సంచికలో శ్రీకృష్ణ జననానికి సంబంధించిన వ్యాసం బాగుంది. మహానంది చరిత బాగుంది. గుహనాథన్‌తో ఇంటర్వ్యూలో చేతులు చప్పట్లకే కాదు పనులకే అనే సామెత బాగుంది. మన జాతీయ పుష్పం కమలం వ్యాసం బాగుంది. కృష్ణాష్టమి పర్వదిన సంచిక కవర్ పేజీగా మగువ బొమ్మకన్న చిన్ని నవ్వుల శ్రీకృష్ణుణ్ణి వేసి వుంటే బాగుండేది. ప్రతివారం కామత్ రాజకీయ భారతం బాగుంటోంది.

– వాస్తు రామచంద్ర, నెల్లూరు



## షూటింగ్‌కి ఆలస్యంగా వచ్చి తిట్లు తిన్న రాజేష్ ఖన్నా

చిన్నప్పదేవర్ హిందీలో నిర్మించిన చిత్రం హాథీ మేరా సాథీ 25 వారాలు ఆడి విజయం సాధించింది.

ఈ కథకు మూలం తమిళంలో 1967లో తీసిన దైవ సెయల్ (దేవుని అనుగ్రహం) అనే చిత్రం. ఆ చిత్ర కథనే కొన్ని మార్పులతో హిందీలో నిర్మించాలని దేవర్ చెప్పగా, పలువురు ఆశ్చర్యపోయారు.

అప్పట్లో హిందీ చిత్రరంగంలో రాజేష్ ఖన్నా సూపర్ స్టార్‌గా పేరు గాంచారు. అందువల్ల రాజేష్ ఖన్నాను హీరోగా ఎంపిక చేశారు.

దేవర్‌కు ఇంగ్లీష్ రాదు. అయితే తాను చెప్పదలచినది అర్థం అయ్యేటట్టు ఇంగ్లీష్‌లో మాట్లాడేవారు. ఆయన రాజేష్ ఖన్నాతో రాజేష్ ఒకే పేమెంట్, ఒకే షెడ్యూలు యూ కమ్ ఐ ఫినిష్ అని చెప్పి పెద్ద మొత్తానికి ఒకే చెక్ ఇచ్చి చెన్నై వచ్చేశారు.

బొంబాయిలో హిందీ తారలు ఉదయం 10 గం॥ దాటాక నిద్ర లేస్తారు. షూటింగ్‌కు ఆలస్యంగా వెళ్లటం అలవాటు.

కానీ దేవర్ టైం మనిషి. ఉదయం 8 గం॥ షూటింగ్ ప్రారంభిస్తారు. రాజేష్ ఖన్నా రోజూ ఆలస్యంగా రావడం గమనించి ఒక రోజు దేవర్ తమిళంలో రాజేష్ ఖన్నాను తిట్టారు.

రాజేష్ ఖన్నాకు తమిళ భాష తెలియక పోయినా దేవర్ తనను తిడుతున్నాడని అర్థం చేసుకున్నాడు. వెంటనే దేవర్‌ను మేకప్ రూమ్‌కి తీసుకొని వెళ్ళి అక్కడ ఆయన కాళ్ళకు దణ్ణం పెట్టి, తర్వాత తన చెప్పులను విప్పి దేవర్ చేతికి యిచ్చి, "నేను తప్పు చేసి వుంటే, నన్ను చెప్పులతో కొట్టండి. కానీ అందరి ఎదుటా నన్ను తిట్టి అవమానం చేయకండి" అని కన్నీరు పెట్టుకున్నాడు.

"మన్నించు మురుగా! ఇకపై నిన్ను తిట్టను. ఇక్కడ సమయపాలన చాలా ముఖ్యం" అని అన్నారు. మరుసటి రోజు నుండి రాజేష్ ఖన్నా సరిగ్గా చెప్పిన సమయానికి షూటింగ్‌కు హాజరయ్యేవాడు.

ఈ చిత్రం 14.5.1971లో విడుదలై 25 వారాలు ఆడింది. ఈ చిత్రం గురించి ఏవిఎమ్ చెట్టియార్ అన్న మాటలివి. "దేవర్ తీసిన ఈ హిందీ చిత్రం ప్రపంచ చరిత్రలోనే వసూళ్ళలో కొత్త రికార్డు సృష్టించింది. ఈ హిందీ చిత్రం రూ.70, 80 లక్షల వరకు వసూలు చేసిందని" వివరించారు.

**– పిళ్ళారిసెట్టి ఆదికేశవరావు**

ఆమె నడిచొస్తుంటే నందన వనంలా వుంది. నిలబడి మాట్లాడుతుంటే పూలు జలజలా రాలుతున్నట్లే వుంది ప్రభాకర్‌కి.

"బుగ్గ పట్టుకొని సాగదీసి లేపితే లేద్దామని" అప్రయత్నంగా అనేశాడు.

ఒక పల్చని సిగ్గుతెర సహజంగా ఆమె మోహాన్ని కప్పివేసింది. ఓ సారి కళ్ళెత్తి అతని వైపు చూసి మెల్లగా వెనుదిరిగి వచ్చేసింది. అప్పటినుంచీ మెదలయ్యాయి అతని పాట్లు. అమెకి కోపం తెప్పించానేమోనని బాధ మొదలైంది. హిమజ ఎక్కడుంటే అక్కడ తచ్చట్లాడాడు. కానీ ఆమె పట్టించుకోలేదు. దాంతో మరింత బెంగపడి పోయాడు. చివరికి కిచెన్‌లోకి వెళ్ళిపోయి "సారీ" చెప్పాడు.

ఎందుకన్నట్టు చూసింది. బుగ్గ తళతళా మెరుస్తూ కనిపించింది. ఆమె బుగ్గ పట్టి సాగదీస్తూ "ఆ రోజు నువ్విలా అన్నావు కదా! అందుకే నేనూ సరదాగా" అతను చెప్తున్న మాటని కట్ చేసి–

"…. పెళ్ళి కావలసిన పరాయి అమ్మాయితో యిలా.." అర్ధోక్తిలో ఆపేసింది.

ఆ మాటలకు అతని మొహం వెలావెలా పోయింది. చెయ్యి యథాస్థానానికి వచ్చేసింది. భారంగా అడుగులు వేస్తూ హాల్లోకి వచ్చేశాడు. ఆకాశంలోనే కాదు, అతని మనసంతా మబ్బులు కమ్మినట్లుగా వుంది. కర్తవ్యం తోచకుండా వుంది. మధ్యాహ్నం భోజనాల సమయం వరకూ యిద్దరూ మౌనంగా గడిపారు.

ప్రభాకర్‌కి కాసేపు పడుకోవాలని కూడా అనిపించడం లేదు. ఆమె ఎటు మెదిలితే అటు చూస్తూ కూర్చున్నాడు. ఇంతలో ఈదురుగాలి ప్రారంభమైంది. ప్రభాకర్ లేచి కిటికీలో వేశాడు. ఆకాశం ఫెళఫెళా వురిమింది. ఉలిక్కిపడి లేచింది హిమజ.

"భయమా?" లాలనగా అడిగాడు ప్రభాకర్.

"నాకు భయమా?" నవ్వి గార్డెన్‌లోకి పరుగెత్తింది. గాలి కొంచెం తగ్గగానే చినుకులు చిటపట రాలడం మొదలుపెట్టాయి. అతను పోర్టికోలో నిలబడి "తడిచిపోతావు లోపలికి రా" పిలిచాడు.

"లోపలికా? బైట వాన కురుస్తుంటేలోపలికి రమ్మంటారేంటి?" చిలిపిగా నవ్వుతూ అంది.

"జలుబు చేస్తుంది" చిన్నపిల్లకి చెప్పినట్లు చెప్పాడు.

"ఎవరికి మీకా?" వెక్కిరించింది. యథావిధిగా నవ్వేసి చేతులు కట్టుకుని నిలబడి వర్షంలో తడుస్తున్న ఆమెను చూడసాగాడు.

పిల్లిలా వచ్చిన వాన చివరికి సివంగిలా దూకుతోంది. హిమజ పూర్తిగా తడిసిపోయింది. తడిసిన దుస్తుల్లోంచి పాలరాతి శిల్పంలాంటి ఒంపుసొంపులు కనిపిస్తున్నాయి. ఆమె అందానికి శరీరం వశం తప్పుతోంది. ఆమెని కౌగిట్లోకి తీసుకోవాలని వయసు తొందరపెడుతోంది. కానీ అడుగు కదపలేదు. చూస్తూనే వున్నాడు. "ఈ అమ్మాయి తనకు పరాయిదా?" అనుకోగానే హఠాత్తుగా దుఃఖంలాంటి భావం కలిగింది.

తనూ వర్షంలో తుడుస్తూ ఆమె దగ్గరకు వెళ్ళాడు. హిమజ ఆశ్చర్యంగా చూస్తుండగానే దగ్గరకు వెళ్ళి చెయ్యి పట్టుకుని "ఒకసారి లోపలికి రా" పిలిచాడు.

"నేనాడుకోవాలి రాను.." మొండిగా అంది.

"వాన రేపైనా రావొచ్చు. కానీ నాకీ క్షణాలు మళ్ళీ రావు" అతని స్వరం జీరగా మారింది. కళ్ళెందుకో ఎర్రగా వున్నాయి. అతని ఎమోషన్‌ని గమనించి మాట్లాడకుండా లోపలికి వచ్చింది.

టవల్ తీసుకుని ఆమె జుట్టుని మృదువుగా తుడవ సాగాడు. తడి బట్టలు వంటి మీద వుండటంతో చలికి ముడుచుకుపోతూ తన తలకి దగ్గరగా వున్న అతని మెడలోని చెయిన్‌కి వున్న లాకెట్‌ని చూడసాగింది.

"నన్ను పెళ్ళి చేసుకుంటావా?" హఠాత్తుగా వినబడిన ప్రశ్నకు ఉలిక్కిపడి తలెత్తి చూసింది. అతని కళ్ళు ఆమెకు నిజాన్ని చెప్పాయి.

"ఆడవాళ్ళంటే ఎదుటివారిని హింసిస్తూనో తమని తాము హింసించుకుంటూనో వుంటారని అనుకునేవాడిని. కానీ నీలా జీవితాన్ని ఆనందించే వాళ్ళుంటారని నిన్ను చూశాకే తెలిసింది. నా జీవితం పరిపూర్ణం కావాలంటే నీ తోడు కావాలి. నేను నీకు నచ్చానా?" ఆరాటంగా అడిగాడు.

ఆమె తల మెల్లిగా అతని హృదయం మీద ఆనింది. సమాధానం కోసం అతనెంత ఆత్రంగా వున్నాడో గుండె చప్పుడు చెపుతోంది.

"నచ్చారు" మెల్లిగా అంది. అతని హృదయ భారమంతా తీరిపోయింది.

"ఎంత నచ్చాను?" కొంటెగా అడిగాడు.

అతన్ని దూరంగా తోసేసి గార్డెన్‌లోకి పరుగెడుతూ "వాన కురిసినంత ఇష్టం" అరిచి చెప్పింది.

నవ్వుతూ వెనకే నడిచాడు.

యాత్రల మధ్యలో బస్సులో కాసేపు కునుకు తీస్తున్న ప్రభాదేవికి మంచి కల ఏదో రావడంతో నిద్రలోనే చిరునవ్వు నవ్వుకుంది. ❊